

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి చిత్తుగా ఓడిపోవడం వందకు వెయ్యి శాతం ఖాయం. రివర్స్ పాలనపై నేడు రాష్ట్రమంతా ఇదేం ఖర్మ అని ఆవేదన చెందుతోంది.



వాతావరణం
31° ⌄24° ^32°
గాలిలో తేమ: 86%
పొడిగానే ఉంటుంది
శుక్ర 32° | శని 32° | ఆది 34°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# ఇది ఆంధ్రకి చివరి అవకాశం

> ఆర్థికపరంగా కుప్పకూలిపోవటానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రాల్లో ముందువరుసలో ఆంధ్రప్రదేశ్ ఇవాళ ఉంది. ప్రజలు అవకాశాలు, అభివృద్ధి కోల్పోయారు. అందుకే చంద్రబాబు నాయుడుకి రాయలసీమలో ఇటీవల అంత స్పందన వచ్చింది. - బిజినెస్ స్టాండర్డ్

దీర్ఘకాలంలో ప్రజలకు ఏ విధానాలు మేలు చేస్తాయి అని ఆలోచించే నాయకుడు దార్శనికుడు. ఓట్లువేయించుకొని మళ్లీ అధికారంలోకి రావటానికి అవసరమైన నిర్ణయాలు మాత్రమే చేసే నాయకుడు ప్రజలకి మేలు చేయలేడు. ఏపీలో ఇప్పుడు ఇటువంటి పరిస్థితులు ఏర్పడినట్టు కనిపిస్తోందని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక పేర్కొంది. ఆర్థికపరంగా కుప్పకూలి పోవడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రాల్లో ముందు వరుసలో ఆంధ్రప్రదేశ్ ఇవాళ ఉంది. భారతీయ రిజర్వు బ్యాంకు కూడా పలుమార్లు దీనికి సంబంధించి హెచ్చరికలు చేసింది. రోజురోజుకి రుణభారం పెరుగుతోంది. రుణ చెల్లింపులకు సంబంధించి గడిచిన మూడేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేయటం లేదు. వివిధ చారిత్రక కారణాలు వల్ల తెలుగు రాష్ట్రాలు గతంలో ప్రగతి పథంలో పయనించాయి. రాష్ట్రంలో లభ్యమవుతున్న అవకాశాలను ఉపయోగించుకొని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువాళ్లు ఉన్నత స్థానాలను ఆక్రమించుకున్నారు. అయితే ఈ పునాదులన్నీ ఇవాళ కదిలిపోతున్నాయి. ఇవాళ ఆంధ్రప్రదేశ్ అంటే ఖాళీ ఖజానా, కుప్పలుగా పెరుగుతున్న అప్పులు, నిరాశాజనక భవిష్యత్తు మాత్రమే కానవస్తున్నాయి. గడిచిన మూడేళ్లలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 90 శాతానికి పైగా పడిపోవడం పాలనా వైఫల్యాలకు, విధానపరమైన లోపాలకు పెద్ద ఉదాహరణగా నిలబడింది. కేంద్ర ప్రభుత్వం సహాయం అందజేయకపోతే ఆంధ్రప్రదేశ్ కుప్పకూలిపోయే ప్రమాదం ఏర్పడింది. ఎందుకంటే స్థూల ఉత్పత్తిలో రుణ శాతం 32 శాతం దాటింది. తీర్చలేని అప్పులతో కునారిల్లుతున్న రాష్ట్రం అసలు సమస్యలను వదిలేసి మూడు రాజధానుల కడతానంటూ బయల్దేరింది. అందుకే ఇటీవల టిడిపి అధినేత చంద్రాబాబు పర్యటనకి రాయలసీమలో కూడా భారీ స్పందన లభించింది. కులం, ప్రాంతంలాంటి సంకుచిత అంశాలు కాకుండా, అభివృద్ధి, అవకాశాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాల వైపు ప్రజలు చూస్తున్నారు. ప్రస్తుత దుష్పరిపాలన మూలంగా ఏపీ కొన్ని తరాల నుంచి వేసిన ముందడుగులు వృథాగా పోయే ప్రమాదం ఏర్పడింది.

LISTEN WATCH

**అభిప్రాయం**

రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించాలన్న యనమల రామకృష్ణుడి డిమాండ్‌తో ఏకీభవిస్తారా?



| అవును | లేదు | తెలీదు |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్తుందని భావిస్తున్నారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**




ఇపుడు ఇళ్ల కూల్చివేతల పోటీల్లో ఫస్టు వచ్చిన వివరాలు!

## ప్రభుత్వం 'ముందస్తు'కు వెళ్లొచ్చు : చంద్రబాబు

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలపై ప్రభుత్వం యోచన చేస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడించారు. రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుండటంతో వైసిపిని ఓటమిభయం వెన్నాడుతోందన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంపై పార్టీ శ్రేణులతో బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసి సంక్షేమ పథకాలలో కోత పెడుతున్నదని ఆయన చెప్పారు. టిడిపి అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరిస్తామని వెల్లడించారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం వెనుకబడి వుండటానికి ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. టిడిపి హయాంలో 12 లక్షల ఇళ్లు నిర్మిస్తే వైసీపీ కేవలం 5 మాత్రమే కట్టిన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. టిడిపి చేపట్టిన బాదుడే బాదుడు, 'ఇదేం ఖర్మ' కార్యక్రమాల కారణంగా ప్రజల్లోనూ అవగాహన పెరిగిందని చెప్పారు.

దక్షిణకోస్తా పేజీ 5



ముఖ్యమంత్రికి ఓటమి భయం : చంద్రబాబు

రాష్ట్రీయం పేజీ 7



కనీసం సస్పెండ్ కూడా చేయరా: పల్ల

ప్రజావాణి పేజీ 9



ప్రజా డబ్బును లూటీ చేసిన జగన్:బొండా ఉమా

ప్రత్యేకం పేజీ 14



జగన్ ఇప్పటికైనా చెంపలేసుకోవాలి : కాల్వ

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

పంటను సకాలంలో కొనుగోలుచేసి రైతులకు సొమ్ములు చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నారు.

– బగ్గు రమణమూర్తి, మాజీ ఎమ్మెల్యే





# వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

- రాష్ట్రంలో రోడ్లు వేసే పరిస్థితి కూడా లేదు
- అరకు ఇన్‌చార్జి కిడారి శ్రవణ్ కుమార్

అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, సంతరి పంచాయతీ కుడబిరులో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ టమికే నూకరాజు అధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. కుడబిరు గ్రామంలో కనీసం రోడ్డు సౌకర్యం కల్పించలేని పరిస్తితి వైసిపి ప్రభుత్వంలో ఏర్పడిందని, గత టిడిపి హయాంలో మట్టి రోడ్డు సౌకర్యం కల్పించామని, వైసిపి ప్రభుత్వం గెలిచి మూడేళ్ళు గడిచిన కనీసం రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. గ్రామంలో గతంలో మంజూరైన ఎన్టీఆర్ గృహాలకు పూర్తి బిల్లులు చెల్లించలేదని, వైసిపి పాలనలో ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఈ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో చాలామంది వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయలేదని, ఐదు ఎకరాలు దాటిన వారికి పింఛను తీసివేసిన దౌర్భాగ్య స్థితితో ప్రభుత్వం ఉందని శ్రవణ్ ధ్వజమెత్తారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్థంలేని పాలన

ఏంటీ పరిస్థితి

### మంత్రుల ప్రకటనలతో ప్రజల అయోమయం

విశాఖలో పరిపాలన రాజధాని ఏప్రిల్ నుంచి అని మంత్రులు బొత్స, గుడివాడ విభిన్న ప్రకటనలు చేసి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కన్వీనర్ కొణతాల వెంకటరావు బుధవారం విరుచుకుపడ్డారు. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం అమరావతే రాజధాని అని పార్లమెంట్, రాజ్యసభల్లో సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ప్రభుత్వం తీరు మారలేదన్నారు.

విజ్ఞప్తి

### పట్టభద్ర ఓటర్ల అవకతవకలపై విచారించాలి

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటర్ల నమోదు అవకతవకలపై విచారణ కోరుతూ అనకాపల్లి జిల్లా డీఆర్వోకు మెమరాండం సమర్పించారు. ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాలో దాదాపు 15 వేలకు పైగా అనర్హులు ఉన్నారని జగదీశ్వర రావు చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని కుమారి లక్ష్మి, బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు.

పిలుపు

### టిడిపిలో చేరిన 20 వైసిపి కుటుంబాలు

దత్తిరాజేరు మండలంలోని దత్తి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలోకి 20 వైసీపీ కుటుంబాలు చేరాయి. బుధవారం గజపతినగరం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని డాక్టర్ నాయుడు అభినందించారు.

# వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధం: శత్రుచర్ల

ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతున్న వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి రానున్న రోజుల్లో ప్రజలు సిద్ధం కావాలని మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు పిలుపునిచ్చారు. జియ్యమ్మవలస మండలం శిఖబడి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి వైసిపి ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారని శత్రుచర్ల పేర్కొన్నారు.

## ఇది తథ్యం

### టిడిపికి అధికారం రావడం ఖాయం

రాబోవు రోజుల్లో టిడిపిని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధం శత్రుచర్ల పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్వరలో 'ఇదేం ఖర్మ భవన నిర్మాణ కార్మికులకు'

విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిఎన్‌టియుసి అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అధ్యక్షతన టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ సమావేశం విశాఖలో బుధవారం నిర్వహించారు. ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగినది. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఇదేం ఖర్మ భవన నిర్మాణ కార్మికులకు అని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ల పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 10లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను కలవాలని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని, దానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గంగవరం పోర్ట్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ 10 శాతం వాటాన్ని ప్రైవేటుపరం చేయకుండా వెనక్కి తీసుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



LISTEN

కుడబిరు గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

నెలలో సగం రోజులు గడిచినా జీతాలు ఇవ్వలేదు. ఇక జాబ్ క్యాలెండర్ ఏం విడుదల చేస్తారు? మాటలు కోటలు దాటుతాయి. చేతలు గడప కూడా దాటడం లేదు.
– జ్యోతుల నవీన్, కాకినాడ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు



# అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం, అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం

– ఒక్క ఛాన్స్ ఇస్తే నరకం చూపారు: సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని

జగన్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, గుడా మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. స్థానిక 2వ డివిజన్‌లో పార్టీ నాయకులు పితాని కుటుంబరావు ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి మహిళలు పడుతున్న బాధలు వివరించారు. జగన్మోహనరెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తే నరకం చూపిస్తున్నారని మహిళలు వాపోయారు. గన్ని కృష్ణ, ఆదిరెడ్డి భవాని మాట్లాడుతూ గోదావరి నది పక్కనే ఉన్నా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సక్రమంగా అందించలేక పోవడం దారుణమన్నారు.



LISTEN

కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య,మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, ఆనెం చిన్నా, చంటి, మిస్కా జోగినాయుడు, ముక్కా రాము, సలాది ఆనంద్, చిరంజీవి, నాగమణి, జక్కా ఆదిబాబు తదితరులు

## సంక్షిప్తం

ఎదుర్కొందాం

### ప్రభుత్వ పాలన చూసి ఇదేమి ఖర్మ అంటున్నారు

రాజానగరం మండలం జి యర్రంపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలు జగన్ పాలన చూసి ఇదేం ఖర్మ ఈ జగన్ పాలన అని బాధపడుతున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిస్సహాయత

### పండించిన పంట కొనుగోలు చేయలేని స్థితిలో ప్రభుత్వం

కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలుచేసి రైతుకు సొమ్ములు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు అన్నారు. ఊతకోటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. వారిద్దరూ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలను ఏ రకంగా మోసం చేస్తున్నారో వివరించారు.

ఆందోళన

### రాష్ట్రంలో దుర్మార్గ, కక్షపూరిత పాలన: ఎంఏ షరీఫ్

రాష్ట్రంలో దుర్మార్గ, కక్షపూరిత పాలన సాగుతోందని శాసన మండలి మాజీ ఛైర్మన్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ షరీఫ్ అన్నారు. నరసాపురం పట్టణంలో నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు. ప్రజల తరపున పోరాడే విపక్షాలపై ప్రభుత్వం కేసులు నమోదు చేయించి బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు.

# దళితుల గొంతు నొక్కేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

దళితుల సంక్షేమ అభివృద్ధిని నిర్వీర్యం చేసే దళిత వ్యతిరేక విధానాలకు నిరసనగా 17న ఏలూరులో దళిత సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో "దళితుల సమర భేరీ ర్యాలీ"నిర్వహించనున్నట్లు తెలిపారు. దళిత యువకులను, మేధావులను, రాష్ట్రంలో జరిగే అన్యాయాలపై పోరాటం చేసే ప్రతి దళిత గొంతును ప్రభుత్వం నొక్కి వేస్తుందని ఆరోపించారు. దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేస్తుందన్నారు.

ఉద్యమం

### 17న దళిత సమరభేరి

ఏలూరులో 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు దళిత సమరభేరి ర్యాలీ జరుగుతుంది. ఫైర్ స్టేషన్ కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహం నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు తెలిపారు.

కలిసుందాం

### ఐక్యతతో టిడిపి విజయానికి కృషి చేయాలి

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేసి చంద్రబాబునాయుడిని సీఎం చేయాలని పెనుగొండ మండల సిద్ధాంతం క్లస్టర్ బూత్ కమిటీ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సిద్ధాంతం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సత్యనారాయణ (చిన్ని) నాయకత్వంలో సిద్ధాంతం ఎనిమిది క్లస్టర్ల బూత్ కమిటీ, కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం దిశ నిర్దేశం తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పెనుగొండ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



LISTEN

ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వ విధానాలు, తీరుతో ప్రతి ఇంట్లో ఏదో ఒక సమస్య ఉంటోంది. సంక్షేమం అంతంతమాత్రంగా అందటంతో జీవనం దుర్భరంగా మారింది.

- గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే



# పంట పరిహారంపై పరిహాసం : వరి రైతుకు భారీ నష్టం

తుఫాను ప్రభావం

తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కురిసిన వర్షాలకు రైతులు నిండా మునిగారు. కుప్ప వేయని వరి పనలు తడిసిపోయాయి. లోతట్టు భూముల్లో వరి పనలు నీటమునిగాయి. పనలు ఆరడానికి మరికొంత సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. వాతావరణం పొడిగా ఉంటే బుధవారం నుంచి వరి కోతలు చేపట్టవచ్చని సూచిస్తున్నారు. కాగా, ఉమ్మడి జిల్లాల్లో సుమారు 5వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సమాచారం ప్రకారం అంతకు పైబడి వరి పంటకు నష్టం వాటిల్లినట్టు తెలిసింది. వరి పంట కోశాక ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి పరిహారం అందదని అధికారులు చెబుతున్నారు. పొలంలో పంట ఉండి, తుఫాన్లు, వరదలు, వర్షాలకు దెబ్బతింటేనే నష్టపరిహారం మంజూరవుతుందని చెప్పారు. తుఫానుకు ముందు కోత కోసి, కుప్ప వేయని పొలాల్లో వరి పనలు తడిసిపోయాయి. నిబంధనల ప్రకారమైతే ఒక్క రైతుకు కూడా బీమా పరిహారం లేదా పంట నష్టపరిహారం అందే పరిస్థితి కనిపించట్లేదు.

ప్రభుత్వ పన్నాగం

## నష్టంపై 21నాటికి నివేదిక

ఎంతమేర నష్టం వాటిల్లిందో అంచనా వేసి ఈ నెల 21లోగా నివేదిక అందజేయనున్నట్లు వ్యవసాయాధికారి మోహన్‌రావు తెలిపారు. నష్టం 50శాతం కంటే ఎక్కువ ఉంటేనే నివేదికలో పొందుపరుస్తామన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండలం, పోలిశెట్టిపాడు గ్రామంలో ర్యాలీగా వెళ్తున్న టీడీపీ తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ తదితరులు



LISTEN

ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం, గడ్డమణుగులో వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న మాజీమంత్రి దేవినేని ఉమా

సేవలో..

## 140 రోజులుగా నిరాటంకంగా అన్న క్యాంటీన్

టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ 140 రోజులుగా నిరాటంకంగా సాగుతోంది. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, కాలేజీ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు విచ్చేసి కడుపునిండా భోజనం చేస్తున్నారు. రుచిగా, శుచిగా అందిస్తున్న భోజనాన్ని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ మహాత్కార్యంలో బుధవారం 646 మందికి అన్నదానం చేశారు. అనుమంచిపల్లి గ్రామ వాస్తవ్యులు చిరుమామిళ్ల సీతమ్మ, రామారావు గార్ల పేరున, వారి కుమార్తె, అల్లుడు దొడ్డపనేని భారతి, విద్యాసాగర్ వితరణతో బుధవారం పేదలకు అన్నదానం చేశారు. పద్మనాభుని కుటుంబరావు, మైనేని రాధాకృష్ణ, గట్టిడి ప్రసాద్, దొడ్డపనేని భారతి, విద్యాసాగర్, మౌనికృష్ణ, రావూరి శీను ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, కానూరు కిషోర్, కేళి నాగేశ్వరరావు, షేక్ షరీఫ్, గుంజ నరసయ్య, గొట్టె నాగరాజు, షేక్ అక్బర్, దర్శి నరసింహారావు, కొర్రకుటి సైదులు, చెరుకూరి నాగరాజు, మారేపల్లి శౌరి, గంజి కొండ, సర్వేపల్లి శ్రీను, కొంటేగోర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పోరుబాట

ప్రచారం

## ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇబ్బందుల్లో ప్రజలు

పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం కస్తాల మాదిపాడు పంచాయతీలోని గింజపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం బుధవారం జరిగింది. టీడీపీ పెదకూరపాడు ఇన్‌చార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత కారణంగా సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పోరాటం

## ధాన్యాన్ని వెంటనే కొనాలంటూ టీడీపీ నిరసన

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ మైలవరం నియోజకవర్గం, రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో మాజీమంత్రి దేవినేని ఉమా ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం రాశిగా పోసి నినాదాలు చేశారు. మద్దతు ధర ఇచ్చి, వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు. వలంటీర్ల ద్వారా కొంటామని మాటలు చెబుతున్నారని మండిపడ్డారు.

జన్మదినం

## మంగళగిరిలో పేదలకు దుప్పట్లు, స్వీట్ల పంపిణీ

టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా బుధవారం మంగళగిరి పాతబస్టాండ్ వద్ద పేదలకు దుప్పట్లు, స్వీట్లు పంచిపెట్టారు. పీఎస్ఆర్ యూత్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, ఆయన కుమారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



కో ఆపరేటివ్ డెయిరీలను, వాటి పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకుంటానని చెప్పిన జగన్, ఇప్పుడు అమూల్ భజన చేయడం సిగ్గుచేటు.

- పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

ఇలాగైతే ఎలా

తెలుసుకోండి

## నీటిపారుదలశాఖ బాధ్యతారాహిత్యమే నష్టానికి కారణం

నెల్లూరు జిల్లాలో వేల ఎకరాల్లో వరినాట్లు, నారుమడులతోపాటు వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని, దీనికి నీటిపారుదల శాఖ బాధ్యతారాహిత్యమే కారణమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో కాలువలలకు మరమ్మతులు చేయలేదన్నారు.

ఇదేం పద్ధతి

## తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాండూస్ తుపాను నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓవైపు ఇబ్బందులు పడుతూ ఇళ్లకే పరిమితమైన నేపథ్యంలో గుట్టుచప్పుడు కాకుండా నెల్లూరులోని మైపాడు రోడ్డులో సీతారాముల దేవస్థానాన్ని తొలగించడం అన్యాయమని మాజీ కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ నేత మామిడాల మధు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో గుడులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

విజ్ఞప్తి

## తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

మాండోస్ తుపాను ప్రభావంతో దర్శి నియోజకవర్గంలో రైతులకు చేతికందిన పంట నీళ్ల పాలైందని దర్శి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. రైతులకు వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.



LISTEN

విజయవాడ ఎంపీ కేశినేని నాని కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు.

# రైతులు సర్వం కోల్పోతున్నా ప్రభుత్వానికి పట్టదా, వారంటే వైసిపికి ఎందుకు ద్వేషం

ఆదుకోవాలి

కొండెపి, కందుకూరు నియోజకవర్గాల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, దివి శివరాం, ఇంటూరి నాగేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, దామచర్ల సత్యతో ఉన్నారు. మాండూస్ తుపాను ప్రభావంతో గోదావరి జిల్లాల నుంచి తిరుపతి వరకు రైతులు భారీగా నష్టపోయారని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో 1.35 లక్షల ఎకరాల్లో పొగాకు సాగవుతోంది. రైతులు ఒక్కో ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టారని పేర్కొన్నారు. భారీవర్షాల కారణంగా రూ. 600 నుంచి 700 కోట్ల పెట్టుబడిని రైతులు నష్టపోయారని, ఎకరాకు రూ.1.30 లక్షల వరకు రాబడిని కూడా కోల్పోయారన్నారు. పొగాకు రైతులు మొత్తంగా రూ.1500 కోట్లు నష్టపోయారు. పొగాకు రైతును మాండూస్ తుపాను కోలుకోలేని దెబ్బ కొట్టిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు సర్వం కోల్పోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పొగాకు రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పొగాకు బోర్డు, బ్యాంకర్లు స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు. శనగ రైతులు కూడా ఎకరాకు రూ.25 వేలు నష్టపోయారనీ, కౌలు రైతులకైతే అదనంగా మరో రూ.15 వేలు నష్టం వాటిల్లిందన్నారు.

విజ్ఞప్తి

## పొగాకు బోర్డు ఆదుకోవాలి

పొగాకు బోర్డుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ రూపంలోనూ భారీగా ఆదాయం లభిస్తోందని, ఆ నిధులన్నీ రైతుల కష్టమేననీ, ఇప్పుడు రైతులు భారీగా నష్టపోయారు కనుక వారిని ఆదుకునేందుకు బోర్డు ముందుకు రావాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు.



LISTEN

మాండూస్ తుపాను ధాటిని ప్రకాశం జిల్లాలో నీటిపాలైన పంటను ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రికి ఓటమి భయం : చంద్రబాబు

రాష్ట్ర ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుందని టిడిపి అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్టీ ముఖ్య నేతలతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. రివర్స్ పాలనపై రాష్ట్రమంతా ఇదేం ఖర్మ అని ఆవేదన చెందుతుందని అన్నారు. వైసిపి విధానాలతో రాష్ట్రం, ప్రజలు వ్యక్తిగతం అప్పుల పాలయ్యారని అన్నారు. ఈ నెల 13వ తేది వచ్చినా, ఇప్పటికీ ఉద్యోగులకు జీతాలు చెల్లించని పరిస్థితి గతంలో ఎన్నడూ తలెత్తలేదని గుర్తు చేశారు. వైసిపి పాలన వైఫల్యాలు, దోపిడీల కారణంగా ఏ వర్గం ఎలా నష్టపోయిందనే విషయాన్ని వివరించాలని సూచించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలి. నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశన్నంటుతున్నా పట్టించుకోని ప్రభుత్వమిది.

– గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

## సంక్షిప్తంగా..

ఆవేదన

### మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడండి

రాష్ట్రంలో మత్తు పదార్థాలను నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్ ఆధ్వర్యంలో కడపలో టిడిపి, తెలుగు యువత నాయకులు నిరసన చేపట్టారు. జియావుద్దీన్ మాట్లాడుతూ యువతను మత్తులో చిత్తు చేస్తూ అంధకారంలోకి నెడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పర్యటన

### తిరుపతిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతిలోని 47వ వార్డులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇన్‌చార్జి రవీంద్ర, 47వ వార్డు అధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రటరీ లక్ష్మి, శకుంతలమ్మ, ప్రమీలమ్మ, సుశీలమ్మ, వాణిజ్య విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిన

### ప్రజా సమస్యలపై టిడిపి అలుపెరగని పోరు

ఎమ్మిగనూరు పట్టణం 16వ వార్డులో బుధవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరిగిన టిడిపి నేతలు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.విజయ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై టిడిపి అలుపెరగక పోరాడుతుందన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా అనంతపురం 35వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, తదితరులు

భరోసా..

### తుఫాను బాధిత ప్రాంతాల్లో టిడిపి నేతల పర్యటన

కడప జిల్లాలోని పెద్దముడియం మండలం పెద్ద పసుపల గ్రామంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను బుధవారం టిడిపి నేతలు పరిశీలించారు. టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలోని టిడిపి నేతలు వర్ష బాధిత ప్రాంతాలను పరిశీలించి స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ తుఫాను ప్రభావానికి పంట పూర్తిగా దెబ్బతిన్నదని, రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# తుఫాను దెబ్బకు కోలుకోలేని కష్టం రైతును నిండా ముంచిన 'మాండస్'

21 మండలాల్లో దెబ్బతిన్న అన్ని రకాల పంటలు.. రూ.లక్షల్లో నష్టపోయిన రైతులు

మాండస్ తుఫాను అన్నదాతను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరబోసిన ధాన్యం, మిర్చి దిగుబడులను కాపాడుకోవడం రైతుకు సాధ్యం పడలేదు. మరోవైపు పొలాల్లో నీరుచేరి వివిధ రకాల పంటలు దెబ్బతింటున్నాయి. చెరకు, వేరుశనగ, పప్పుశనగ, పత్తి రైతులకు అపార నష్టం వాటిల్లింది. అనంతపురం జిల్లాలోని 21 మండలాల్లో సోమవారం కురిసిన భారీ వర్షానికి పంట మొత్తం నీటమునిగింది. బొమ్మనహాళ్ మండలవ్యాప్తంగా వరి, చెరుకు పంటలు నేలకొరిగాయి. మిర్చి పూత రాలిపోతోంది. పెట్టుబడి నష్టం రూ.కోట్లలో ఉంటోంది. కొళగానహళ్లి, ఉద్దేహాళ్, కళ్లుహెూళ, దేవగిరి క్రాస్ గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. కళ్లుహెూళ, బొల్లనగుడ్డం గ్రామాల వద్ద మిర్చి మొక్కలు బూజురంగులోకి మారి, పూత రాలిపోతోంది. కొన్నిచోట్ల మిర్చి బూజుపట్టి పనికిరాకుండా పోతోంది. కొళగానహళ్లి వద్ద వరి పంట నేలకొరిగింది. వజ్రకరూరు మండలంలోని గంజికుంట గ్రామంలో సోమవారం రాత్రి వీచిన గాలులకు చెరుకు పంట నేలకొరిగింది. రైతు ప్రకాష్ 2.20 ఎకరాల్లో చెరుకు సాగు చేశారు. ఈ పంట మొత్తం నేలమట్టమైంది. రూ.3 లక్షలు నష్టం జరిగిందని వాపోయాడు.

తీవ్రనష్టం

### ఎకరాకు రూ.3వేలివ్వాలి

దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.30 వేలు పరిహారం ఇవ్వాలని, తడిసిన ధాన్యం సహా మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు.



LISTEN

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో నిరసన తెలుపుతున్న తెలుగుయువత

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> జగన్ రెడ్డి తన కోసం ఎకరాల విస్తీర్ణంలో ఐదు ఇళ్లు కట్టుకున్నాడు. ఐదు కోట్ల జనాభాకి మూడున్నరేళ్ల పాలనలో సెంటు స్థలంలో ఐదు ఇళ్లే కట్టాడు. - నారా లోకేష్





LISTEN

జగన్ ప్రభుత్వం వంచనపై వెయ్యి రోజులకు పైగా నిరసన చేస్తున్న అమరావతి రైతులు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలో తమ గోడు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు.

ధారాదత్తం

## అమూల్‌కు 300 కోట్ల ఆస్తుల అర్పణం

చిత్తూరు డెయిరీని అమూల్‌కి కట్టబెట్టడాన్ని తెలుగుదేశం ఎమ్మెల్సీ దొరబాబు ఖండించారు. చిత్తూరు డెయిరీకి 300 కోట్ల ఆస్తులు ఉన్నాయని. వీటన్నిటిని అక్రమంగా అమూల్ డెయిరీకి అప్ప జెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధంగా మూడు వేల కోట్ల కోపరేటివ్ డెయిరీ ఆస్తులను అమూల్‌కి ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. తన కేసుల కోసమే గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి కోపరేటివ్ డెయిరీల ఆస్తులను బదలాయిస్తున్నారని విమర్శించారు.

అన్యాయం

వివక్ష

## దళితుల పథకాలకు శఠగోపం

చంద్రబాబు ప్రభుత్వం దళితులకు ప్రవేశపెట్టిన దాదాపు 28 సంక్షేమ పథకాలు జగన్ వచ్చిన తర్వాత తొలగించారని వర్ల రామయ్య విమర్శించారు. "చంద్రబాబు హయాంలో వేలమంది దళిత విద్యార్థులు అంబేద్కర్ విదేశీ విద్య పథకం సాయంతో విదేశాల్లో చదువుకుంటే. మీరు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు ఒక్క దళిత విద్యార్థినైనా విదేశీ చదువుకు పంపారా? పైగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న అని మీ పేరు పెట్టుకుంటారా? మీరేమైనా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కంటే గొప్పవారా? విద్యావంతులా? సంఘసంస్కర్తలా?" అని రామయ్య ప్రశ్నించారు.

వర్ల రామయ్య బహిరంగ లేఖ

## అనంతబాబు బెయిల్ కోసం ఆరాటపడ్డ జగన్ పోలీసులు

జగన్ ప్రభుత్వంలో దళితులు బాధితులైన కేసుల్లో ముద్దాయిలు శిక్షలు తప్పించుకుతిరుగుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య విమర్శించారు. ఇది ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలో మరోసారి రుజువైందని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో రామయ్య అన్నారు. "మీకు అత్యంత ఆప్తుడైన ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ దళితుడైన సుబ్రహ్మణ్యంను కొట్టి కొట్టి చంపి. ఆ శవాన్ని అతని ఇంటికే కారులో తీసుకొచ్చి, ఇంటి ముందు పడేస్తే ఆ కేసును మీ పోలీసులు దర్యాప్తు చేసిన తీరు ముఖ్యమంత్రిగా మీకు దళిత వర్గాల పట్ల ఉన్న ప్రేమ, బంధుప్రీతిని ప్రస్ఫుటంగా ద్యోతకపరుస్తున్నవి. ఆ కేసును మొట్టమొదటి నుండి జిల్లా పోలీసులు అయిష్టంగానే దర్యాప్తు చేశారు. సాక్ష్యాలు సేకరించడంలో ఎంతో నిర్లక్ష్యం వహించారు. బొటాబొటి సాక్ష్యాలతో తూతూమంత్రంగా అనంతబాబును అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. కోర్టు ఇతని నేర చరిత్రగురించి ప్రశ్నిస్తే పోలీసులు అనంతబాబు సచ్ఛీలుడని సర్టిఫికెట్ ఇచ్చారు. మరలా కోర్టు తప్పుబడితే అతనిపై ఎన్నో కేసులున్నాయని ఎట్టకేలకు పోలీసులు ఒప్పుకున్నారు. మీకు అనంతబాబుపట్ల ఉన్న ప్రేమ గమనించి, ఒక దళితుడి హత్య కేసు అయినప్పటికీ పోలీసులు ఎప్పుడెప్పుడు అతనిని బెయిల్ పై విడుదల చేయించాలా అని పడిన ఆరాటం వర్ణనాతీతం. మీరు ముఖ్యమంత్రిగా అంత ప్రేమ అతనిపై చూపకపోతే పోలీసులు అతని విడుదలకు ఇంత ఆరాటపడేవారు కాదు. మరి, దళితులు నా బంధువులు అన్న మీకు హంతకుడైన అనంతబాబు వీరికంటే ఎక్కువ ప్రేమపాత్రుడు ఎలా అయ్యాడో అర్థంకావడం లేదు. సెషన్స్ కోర్టులో అనంతబాబు బెయిల్ కోసం మీ పోలీసులు పడిన తపన, తదుపరి హైకోర్టులో మీ ప్రభుత్వం అతని బెయిల్ కోసం పడిన ఆరాటం తర్వాత సుప్రీంకోర్టులో కూడా మీ ప్రభుత్వం అతని బెయిల్ కోసం అతనిని జైలునుండి బయటకు తీసుకురావడం కోసం చూపించిన శ్రద్ధ, భక్తులు వర్ణనాతీతం ముఖ్యమంత్రిగారు. రోజుకు లక్షల్లో ఫీజు తీసుకునే న్యాయవాదులు అనంతబాబు తరపున నియమించబడినారట...మీ ఆశీస్సులతోనేనా ముఖ్యమంత్రిగారు? " అని రామయ్య తన సుదీర్ఘ లేఖలో ప్రశ్నించారు. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు అనంతబాబు జైలునుండి విడుదలవుతున్నారంటే భయభ్రాంతులకు గురవుతున్నారని రామయ్య ఆరోపించారు.




ద్రోహం

## కనీసం సస్పెండ్ కూడా చేయరా?

అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోవడంపై టీడిపి నాయకుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. "అనంతబాబు సుబ్రహ్మణ్యంను చంపి 210 రోజులు గడిచాయి. ఇప్పటికీ ఆ కుటుంబానికి చట్ట ప్రకారం రావాల్సిన రాయితీలు ఏమీ ఇంత వరకు ఇవ్వలేదు. ఇప్పటికైనా బాధిత కుటుంబానికి ఇవ్వాల్సిన రాయితీలు అందించాలి. అనంతబాబు బెయిల్ పిటీషన్‌ను రద్దు చేయించాలి. సీబీఐతో సుబ్రహ్మణ్యం హత్య కేసు విచారణ చేయించాలి," అని రామయ్య డిమాండ్ చేశారు.

## రుషికొండ కమిటిలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులా? హైకోర్టు ఆగ్రహం

రుషికొండ కేసుపై జరిగిన విచారణలో ఏపి హైకోర్టు రాష్ట్రప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. విశాఖలోని రిషికొండలో అక్రమ తవ్వకాలపై కేంద్ర అధికారులతో కమిటీ వేయాలనిహైకోర్టు గతంలో ఆదేశించింది. అందుకు భిన్నంగా కమిటీలో ముగ్గురు రాష్ట్ర అధికారులను జగన్ ప్రభుత్వం నియమించింది. దీనిపై పిటీషనర్ల తరపున న్యాయవాదులు వీరారెడ్డి, అశ్వినీ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను ఎలా నియమిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. కమిటీ నియామకాలను వెంటనే సరిచేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.



LISTEN

విశాఖపట్నంలోని రుషికొండ వ్యవహారంలో రాష్ట్రప్రభుత్వ తీరును ప్రశ్నించిన హైకోర్టు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1988



గీతా ఫోగట్ జన్మదినం. 2010 కామన్వెల్త్ క్రీడల్లో రెజ్లింగ్‌లో ఇండియా తరుపున స్వర్ణ పతకం సాధించారు.




# చైతన్యరథం

గురువారం, 14 డిసెంబరు 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



మహాకవి శ్రీశ్రీ సప్తతి పూర్తి వేడుకల్లో పాల్గొన్న ఎన్టీఆర్

## విసా రెడ్డి విషకౌగిలిలో పబ్లిక్ అకౌంట్స్ కమిటి

భారతదేశంలో రోజురోజుకి ప్రజాస్వామ్యం అడుగంటుతోంది. అందుకు తాజా ఉదాహరణ వైసిపి నేత వి విజయసాయి రెడ్డి పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడు కావడం. ఈయన అవినీతి బాగోతం అందరికి తెలిసిందే. అక్రమాల ఆరోపణలపై చంచల్‌గూడ జైలులో 16 నెలలు గడిపారు. మోసం, కుట్ర, ఫోర్జరీ, దొంగలెక్కలు వంటి ఆరోపణల మీద 13 సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కేసులు ఈ పెద్దమనిషి మీద నడుస్తున్నాయి. వైసిపి తరవున గోతులు తీసే బాధ్యతను నెత్తిన వేసుకున్న ఈ అవినీతిపరుడికి రాజ్యసభ సభ్యుడిగా, దేశ రాజధానిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా, ఇంకా పలు పదవులను జగన్ కట్టబెట్టాడు. సోషల్ మీడియాలో, బయటా అతని చౌకబారు ప్రవర్తన, చిల్లర వ్యవహారశైలి పట్ల ఆంధ్ర ప్రజానీకంలో ఇప్పటికే అసహ్యం పెల్లుబుకుతోంది. ప్రజలిచ్చిన అధికారాన్ని ఢిల్లీలో సొంత పనుల కోసం దుర్వినియోగం చేస్తున్న ఈ విషమానవుడికి ఇప్పుడు పార్లమెంటులో ఎంతో గౌరవప్రదమైన, బాధ్యతాయుతమైన పదవి దక్కింది. పార్లమెంటరీ వ్యవస్థలో భాగంగానే ఈ నియామకం జరిగినా, ఈ పరిణామం ప్రజాస్వామ్యవాదులని, దేశ భవిష్యత్తు గురించి ఆలోచించే వారిని ఖిన్నులను చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను పరిశీలించే గురుతర బాధ్యత కలిగివున్న పబ్లిక్ అకౌంట్స్ కమిటి లాంటి అత్యున్నత కమిటిలో ఒక ఆషాడభూతి, ఒక కరుడుగట్టిన నేరస్తుడు నియమితుడవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిమితులకు సంకేతం. ఇటువంటి విభ్రాంతికర పరిణామాల మీద పౌరసమాజం చర్చ చేపట్టాల్సిన అవసరం ఉంది.

## జీతాలు కూడా సక్రమంగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

బహుశా రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా రెండువారాలైనా ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలో విఫలమైన ప్రభుత్వం ఇదే అయివుంటుంది. ఉద్యోగులకు 2,000 వేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నదని చెబుతున్నారు. జీతాలు అందనివారిలో ఉపాధ్యాయులే ఎక్కువని తెలుస్తోంది. ఏంటీ దారుణం అని అడిగే హక్కు కూడా ఉద్యోగులకు లేకుండా చేసింటీ ప్రభుత్వం. ఏ రోజుకారోజు ఓవర్ డ్రాఫ్టు మీద గడుపుతున్న రాష్ట్రం ఎప్పటికి ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించగలదో చెప్పలేని పరిస్థితి నెలకొంది. విసిగిపోయిన ఉద్యోగ సంఘాలు సంక్రాంతి తర్వాత తాడోపేడో తేల్చుకుంటామని అంటున్నాయి. రాజ్యాంగబద్ధ సంస్థలేవీ దిగజారుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించి పట్టించుకోకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది.

## కడప ఉక్కు ఫ్యాక్టరీకి జగన్ హయాంలో ఉత్తుత్తి ప్రారంభోత్సవాలూ ఒప్పందాలే




శ్రీనివాస ప్రసాద్

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ప్రజలను మభ్యపెట్టేవిగా వున్నాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన కడపలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం గాలిలో తేలియాడుతోంది. మూడేళ్లకి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని అని కడప స్టీలు మీద మూడేళ్ల క్రితం జగన్ ప్రకటించారు. అయినా అడుగు ముందుకు పడలేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన కడపలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం అలా గాలిలో ఊగిసలాడుతోంది. దాని నిర్మాణానికి 2020లో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ విశ్వసనీయతపై ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయి. ఆ సంస్థ దివాళా తీసిందన్న ప్రచారముంది. ఉద్దేశపూర్వకంగానే ఆ సంస్థతో కొంతమంది ప్రభుత్వ పెద్దలు



లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం మరో సంస్థ తాజాగా తెరమీదకొచ్చింది. ఆ సంస్థ రెండు విడతలుగా రూ. 8,800 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైనట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విధమైన ప్రకటనలు ఈ ఫ్యాక్టరీ విషయంలో పలుమార్లు వెలువడ్డాయి. దీంతో అవన్నీ కంటితుడుపు ప్రకటనలేనన్న భావన ప్రజానీకంలో వ్యక్తమవుతోంది. కడప ఫ్యాక్టరీ నిర్మాణం కోసం తాజాగా నూతన సంస్థను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం, గతంలో జరిగిన ఒప్పందం విషయంపై స్పష్టత నీయకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. కడప ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రప్రభుత్వం పర్యావరణ అనుమతులు సైతం మంజూరు చేసింది. అయినప్పటికి ప్రహరీగోడ మినహా ఇతర నిర్మాణాలు చోటుచేసుకోలేదు. ఈ స్థితిలో మళ్ళీ పనులు ప్రారంభం అంటూ ప్రభుత్వం చేసే ప్రకటనల్లో నిబద్ధత ఏ మేరకు వుంటుందో ఊహించుకోవచ్చు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలను సైతం వైసీపీ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటోంది. అదాని, అరబిందో, ఏస్, గ్రీన్ కో వంటి సంస్థలతో టిడిపి హయాంలోనే ఒప్పందాలు కుదిరాయి. పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఉన్నత స్థాయి నిర్ణయాలు తీసుకోవాల్సిన ' రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ ఐ పి బి) నామమాత్రంగా తయారయింది. దీంతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుపడింది.

WATCH LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి.

- ఆదిరెడ్డి భవాని, ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం సిటీ



ఏమన్నారంటే



## ప్రభుత్వం తక్షణం రైతులను ఆదుకోవాలి: సోమిరెడ్డి

పొగాకు రైతులను ఆదుకునే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పొగాకు బోర్డు, బ్యాంకర్లు స్పందించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో గోదావరి జిల్లాల నుంచి తిరుపతి వరకు రైతులు భారీగా నష్టపోయారని అన్నారు. రూ.1500 కోట్లు పొగాకు రైతులు నష్టపోయారు. పొగాకు రైతును మాండూస్ తుఫాన్ కోలుకోలేని దెబ్బ కొట్టిందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు సర్వం కోల్పోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ఉత్తుత్తి ప్రకటనలు, అబద్ధాల ప్రచారాలు ఆపి రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ప్రజా డబ్బును లూటీ చేసిన జగన్: బొండా ఉమా

జగన్ తన కేబినెట్ సమావేశాన్ని పరిశీలిస్తే అవినీతిపై దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. మంత్రులు ఎవ్వరూ ఇక అవినీతికి పాల్పడవద్దు అని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్న విషయం తేటతెల్లమైందన్నారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా ఇంకా అనేక మాఫియాల ద్వారా 3లక్షల కోట్లు పైబడి అవినీతి జరిగిందన్నారు. ప్రజా డబ్బును లూటీ చేసారని విమర్శించారు. జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు.



## సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యం: కొండబాబు

ప్రజా సంక్షేమ పాలన కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు. వైసీపీ పాలనలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం కాకినాడ సిటీలో బుధవారం నిర్వహించారు. కొండబాబు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ నేడు రాష్ట్ర ప్రజల ఆస్తులను దోచుకుంటున్నాడని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన పోయి తెలుగుదేశం పార్టీ సంక్షమ పాలనను తీసుకురావడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



## సహకార రంగం నిర్వీర్యం చేసిన ప్రభుత్వం: గోరంట్ల

రాష్ట్రంలో సహకార రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అందుకు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ప్రసిద్ధి గాంచిన ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంక్ ఉదాహరణగా నిలుస్తోందని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. 16 బ్రాంచీలు, 11 వందల కోట్ల రూపాయల టర్నోవర్‌తో ఉన్న బ్యాంకుకు ప్రత్యేక అధికారి, సెక్రటరీ లేరని చెప్పారు. నెల రోజులుగా బ్యాంకులో లావీదేవీలు ఆగాయని, 9 కోట్ల డిపాజిట్లు వెనక్కిమళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేపరు మిల్లు కాలుష్యంపై వైసిపి రెండుగా విడిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. పరిష్కారం చూపించకుండా అధికార పక్షం పెత్తనం చేస్తుందన్నారు.

ఇదేం ఖర్మ




LISTEN

జగన్ బిసిల ద్రోహి అవడానికి ఇవిగో ఇదే సాక్ష్యం. అన్ని రంగాల్లో బిసిలకు అరకొర పోస్టులిచ్చి సింహభాగం తన సొంత సామాజిక వర్గానికే ఇచ్చారు.




LISTEN

జగన్ మూడున్నరేళ్ల కాలంలో 24 మంది బిసి నేతలు హత్యకు గురయ్యారు. బిసిల ప్రభుత్వం అని చెప్పుకునే జగన్‌కు ఇవి కనిపించవా?.

# సమస్యలు పరిష్కరించండి: పల్లె జనం ఆవేదన




'మా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. సమస్యలు తాండవిస్తున్నా పరిష్కరించే నాథుడే కరువయ్యారు.'

అని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి పల్లె ఘోషిస్తుంది. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి పల్లె జనం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కూడా తీర్చలేని ప్రభుత్వం మూడు రాజధానులు ఎలా నిర్మిస్తారు అని ప్రశ్నిస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలతో సతమతమవుతున్నామని, అర్హులకు గృహాలు మంజూరు చేయడంలేదని, ఇదేనా సంక్షేమం అని గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. పెద్దలకే పథకాలు తప్ప పేదలకు దరిచేరడం లేదని వాపోతున్నారు. మన్యం ప్రజలకు రోగం వస్తే కనీస ఆసుపత్రి వసతి లేకపోవడం పక్క గ్రామానికి తీసుకువెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేక కళ్ల ముందే తమ వారి ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నించిన వారికి ఎమ్మెల్యేలు సంక్షేమ పథకాలు కట్ చేస్తామని చెప్పడం దారుణం అని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఫ్యాషన్ రంగంలో ప్రవేశించాలనుకునే యువతకు ఆసక్తి, దూరదృష్టి ఎంతో ప్రధానం. ప్రస్తుతం ఫ్యాషన్ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగావకాశాలకు ఢోకా లేదు.



హెల్ప్ డెస్క్

## యువత మెచ్చే బ్యాక్‌ప్యాక్

కాలేజీ కుర్రాడికైనా, కార్యాలయానికెళ్లే యువోద్యోగికైనా ఈరోజుల్లో బ్యాక్‌ప్యాక్ లేకుండా పని ముందుకెళ్లదు. వాళ్లని ఆకట్టుకునేలా రకరకాల డిజైన్లు, పరిమాణాల్లో అందుబాటులోనూ ఉన్నాయి. వీటన్నింటికన్నా భిన్నంగా, టెక్నాలజీని జతచేర్చి B-PIX4 Backpack అనే సరికొత్త బ్యాక్‌ప్యాక్‌ని మార్కెట్లోకి తీసుకొచ్చింది BIOSLED కంపెనీ. దీని ప్రత్యేకత ఏంటంటే బ్యాక్‌ప్యాక్ వెనకాల భాగంలో ఎల్‌సీడీ, ఓఎల్ఈడీ తెర ఉంటుంది. 96 x 128 పరిమాణపు తెరలో ఫొటోలు, వీడియోలు, జిఫ్‌ఫైల్స్, క్యూఆర్ కోడ్‌లు అన్నీ ప్లే అవుతాయి. చీకట్లో ఎల్ఈడీ ల్యాంప్‌లా కూడా పని చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా దీన్ని నియంత్రించవచ్చు. కొత్తదనం కోరుకునే యువతమెచ్చేలా ఉండే ఈ బ్యాక్‌ప్యాక్ ధర రూ.3,999.

## టీషర్టు.. లుక్ అదిరేట్టు

నేటి యువత ఫ్యాషన్‌కి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో చెప్పనవసరం లేదు. స్టైలిష్‌గా ఉండే డ్రెస్సింగ్‌లో టీషర్ట్స్ ముందువరుసలో ఉంటాయి. కుర్రతనానికి చిరునామాలా ఉండే టీషర్టు ఈరోజుల్లో వేయని యువత అరుదే. అయితే ఈ ఔట్‌ఫిట్‌లో మూడు రకాలు ప్రతిఒక్కరి వార్డ్‌రోబ్‌లో ఉండాలంటున్నారు ఫ్యాషన్ డిజైనర్స్.

అవి ఏంటంటే క్లాసిక్: దీన్నే బేసిక్ టీషర్టు అంటారు. శరీరాకృతి బాగున్న ప్రతి కుర్రాడికి ఇది నప్పుతుంది. కాలేజీ విద్యార్థులు, యువోద్యోగులు రౌండ్‌నెక్ టీషర్టులు వేస్తే బాగుంటారు. నడి వయస్కులైతే కుర్రతనం కనిపించేలా చేస్తాయి. ఇందులో స్కిన్‌టైట్, వదులువి, ఓవర్‌సైజ్డ్ మూడు రకాలుంటాయి. ఇంట్లో ఉన్నప్పుడు రోజువారీ వాడకానికి బాగుంటాయి. హెన్లీ: ఇది నెక్ టీషర్టులా కాకుండా వదులు, బిగుతు చేసుకోవడానికి రెండు, మూడు గుండీలు ఉంటాయి. కాలర్ ఉండదు. 'వి' ఆకారంలో ఉండటంతో చూడటానికి స్టైలిష్ కనిపిస్తుంటాయి. పార్టీలు, క్రీడా సందర్భాలకు చక్కగా సరిపోతాయి.



# చదువు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ అభ్యర్థులు https://ssc.nic.in/ వెబ్‌సైట్ ద్వారా పరీక్ష తేదీల నోటిఫికేషన్‌ను చెక్ చేసుకోవచ్చు.



## అవకాశాలు డిజైన్ చేసేద్దాం

ప్రపంచవ్యాప్తంగా మేటి డిజైనర్లకు అవకాశాలు పెరుగుతు న్నాయి. సృజన, ఊహలకు రూపమివ్వగలిగే నైపుణ్యం ఉన్నవారు ఈ విభాగంలో రాణించవచ్చు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (అహ్మదాబాద్) ఏర్పాటైంది. డిజైన్ కోర్సుల్లో చేరే అవకాశం ఇంటర్మీడియట్ తర్వాత వస్తుంది. బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ (బిడిజ్) కోర్సులను నాలుగేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. నిడ్-అహ్మదాబాద్ క్యాంపస్‌లో యానిమేషన్ ఫిల్మ్ డిజైన్, సిరామిక్ అండ్ గ్లాస్ డిజైన్, ఎగ్జిబిషన్ డిజైన్, ఫిల్మ్ అండ్ వీడియో కమ్యూనికేషన్, ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, టెక్స్‌టైల్ డిజైన్ స్పెషలైజేషన్లు ఎంచుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, హరియాణా, మధ్యప్రదేశ్, అసోం క్యాంపస్‌ల్లో ఇండస్ట్రియల్, కమ్యూనికేషన్ డిజైన్, టెక్స్‌టైల్ అండ్ అపారెల్ డిజైన్ కోర్సులు అందిస్తున్నారు. ఏపీలో నిడ్ క్యాంపస్ విజయవాడలో ఏర్పాటైంది.

సమాచారం

## డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

పలు సంస్థల్లో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, మాస్టర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన వెలువడింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వయసు 20 ఏళ్లలోపు ఉండాలి. మాస్టర్ ఆఫ్ డిజైన్ కోర్సుల వ్యవధి రెండున్నరేళ్లు. వీటిని అహ్మదాబాద్, బెంగళూరు, గాంధీనగర్ క్యాంపస్‌ల్లో అందిస్తున్నారు. డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్టులో ప్రిలిమ్స్, మెయిన్స్ ఉంటాయి. ప్రిలిమ్స్ పేపర్ వంద మార్కులకు ఉంటుంది. వ్యవధి 3 గంటలు. పరీక్ష పేపర్‌పై పెన్సిల్/ పెన్నుతో సమాధానాలు రాయాలి. ప్రశ్నాపత్రం ఆంగ్లంలో ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు డిసెంబరు 16 మధ్యాహ్నం 4 వరకు స్వీకరిస్తారు. పరీక్ష తేదీ: జనవరి 8, తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ. వెబ్‌సైట్: http://www.nid.edu/

దశాబ్దాలుగా నలుగుతున్న మహదాయి జల వివాదానికి కాంగ్రెస్ అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణే కారణం. మహదాయి విషయంలో రెండు నాల్కల ధోరణి అవలంభిస్తోంది.

- బసవరాజ్ బొమ్మై, కర్ణాటక సీఎం





# చలికాలం పార్లమెంట్‌కు నిరసన సెగ: విపక్షాలు వాకౌట్

శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు బుధవారం వాకౌట్ సెగ తగిలింది. భారత్-చైనా దళాల మధ్య అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో జరిగిన ఘర్షణపై చర్చకు నిరాకరించడంతో ఉభయసభల్లోనూ విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. అయినా చర్చకు అనుమతించకపోవడంతో విపక్షాలు ఉభయసభల నుంచి వాకౌట్ చేశాయి. చర్చను తిరస్కరించడంతో కాంగ్రెస్‌కు చెందిన సోనియా గాంధీ, విపక్ష నేత రంజన్ చౌదరి నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీల సభ్యులు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు.

బుధవారం ఉదయం 11 గంటలకు పార్లమెంటు యథావిధిగా ప్రారంభమైంది. రాజ్యసభలో, లోక్‌సభ ఆమోదించిన న్యూఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ యాక్ట్, 2019ని పరిగణనలోకి తీసుకోవాలని న్యాయ మంత్రి కిరెన్ రిజుజు ప్రతిపాదించారు. 2022-2023 గ్రాంట్లు, 2019-2020కి అదనపు గ్రాంట్ల కోసం అనుబంధ డిమాండ్‌కు సంబంధించిన చర్చను లోక్‌సభ కొనసాగిస్తోంది. ఈ సందర్భంలో 1962 యుద్ధ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ వైఖరిని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి గుర్తు చేశాయి. 2001లో పార్లమెంటు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించిన అనంతరం మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ దాడులు జరిగి 22 ఏళ్లు పూర్తయ్యాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. సరిహద్దు ఘర్షణలో సైనికులు ఎవరూ చనిపోలేదని, తీవ్రంగా గాయపడలేదని చెప్పారు.

బాధ్యతలు

## మంత్రిగా ఉదయనిధి ప్రమాణం

డీఎంకే శాసనసభ్యుడు, ఆ పార్టీ యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ బుధవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేశారు. ఆయనతో తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన నిరాడంబర కార్యక్రమానికి సీఎం ఎంకె స్టాలిన్, ఆయన మంత్రివర్గ సహచరులు హాజరయ్యారు.



మన వాక్కు

## అరుణాచల్ భారత్‌లో అంతర్భాగమే

అరుణాచల్ ప్రదేశ్ ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో అంతర్భాగమని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. తవాంగ్ సెక్టార్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి) వెంబడి భారతదేశం, చైనా దళాలు ఘర్షణ పడ్డాయని, ఆ ఎదురుకాల్పుల్లో కొద్దిమంది సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయని ఆయన చెప్పారు.



నేరారోపణ

## గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అరెస్టు

గత ఏడాది నమోదైన మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మాజీ గ్యాంగ్‌స్టర్, రాజకీయవేత్త ముఖ్తార్ అన్సారీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రయాగ్‌రాజ్ యూనిట్ బుధవారం కస్టడీలోకి తీసుకుంది. ప్రస్తుతం అన్సారీ ఉత్తరప్రదేశ్‌లోని బండా జైలులో ఉన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల తర్వాత ఏప్రిల్ 7న పంజాబ్‌లోని రోపర్ జైలు నుంచి బండాకు తీసుకువచ్చారు.

ఆగ్రహం

## రెండో రోజూ పరస్పర ఆరోపణలు, సంయమనం కోల్పోయిన నితీష్



బీహార్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల రెండో రోజు అధికార సంకీర్ణం, ప్రతిపక్ష బీజేపీ పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో గందరగోళ దృశ్యాలు కనిపించాయి. రెండు వైపుల నుంచి జరిగిన వాడివేడి మాటల తూటాల వల్ల ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కూడా శాంతించారు. సభ ప్రారంభమైన వెంటనే బీజేపీ సభ్యులు ఆర్జేడీ-జేడీయూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం ప్రారంభించారు. ఇటీవల ముగిసిన కుర్హానీ ఉప ఎన్నికలో పార్టీ విజయాన్ని ప్రస్తావించారు. కుర్హానీ నుంచి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే కేదార్ గుప్తా సభలో తీవ్ర గందరగోళం మధ్య ప్రమాణం చేశారు. మొత్తంగా రెండో రోజు కూడా గందరగోళంతో ముగిసింది.

శాంతిమార్గం

## సిరా దాడి కేసు ఉపసంహరణ

మహారాష్ట్ర మంత్రి చంద్రకాంత్ పాటిల్‌పై సిరా విసిరినందుకు అరెస్టయిన ముగ్గురిపై హత్యాయత్నానికి పాల్పడిన కేసును మహారాష్ట్రలోని పూణె జిల్లాలోని పింప్రి చించ్వాడ్ పోలీసులు ఉపసంహరించుకున్నారు. 10 మంది పోలీసుల సస్పెన్షన్‌ను కూడా రద్దు చేశారు. ఈ ఘటనపై ఓ ఉన్నతాధికారి మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే గురించి మంత్రి పాటిల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యకు నిరసనగా పింప్రీ నగరంలో ఈ సంఘటన జరిగింది.

చైనా, భారత్ సరిహద్దులో ఉద్రిక్తతలు లేకుండా పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయి. సరిహద్దు వివాదంపై ఇరు పక్షాలు దౌత్య, మిలిటరీ మార్గాల ద్వారా చర్చలు కొనసాగిస్తున్నాయి.

- వాంగ్ వెన్‌బిన్, చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి





LISTEN

వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి భారత్‌లోకి చైనా చొరబాట్లు సరికాదని అమెరికా అభిప్రాయపడింది తిప్పి కొట్టడంలో భారత్ చర్యలను సమర్థిస్తున్నామని పేర్కొంది.

# చైనా చొరబాట్లు సరికాదు, భారత్‌కు అమెరికా బాసట

భారత్-చైనా వివాదాస్పద సరిహద్దులపై చర్చించడానికి ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఛానెళ్లను ఉపయోగించుకోవాలని అమెరికా సూచించింది. వాస్తవ నియంత్రణ రేఖ వద్ద సరిహద్దు వెంబడి ప్రాదేశిక క్లెయిమ్‌లను ముందుకు తీసుకెళ్లడానికి 'ఏక పక్ష ప్రయత్నాలను' గట్టిగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా ప్రకటించింది. రెండు పక్షాలు ఘర్షణల నుంచి త్వరగా వైదొలగడం సంతోషించాల్సిన అంశమని, పరిస్థితిని తాము నిశితంగా పరిశీలిస్తున్నామని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ జీన్ పియర్ తెలిపారు. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)లో అరుణాచల్‌ప్రదేశ్ వద్ద ఈనెల 9న సరిహద్దుల్ని మార్చేందుకు చైనా చేసిన ప్రయత్నాలను భారత సైన్యం తిప్పికొట్టింది. రెండు దేశాల సైనికుల మధ్య ఘర్షణలో ఎవరికీ గాయాలు కాలేదు. భారత్, చైనా మధ్య పరిస్థితిని అమెరికా నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ తెలిపారు. భారతీయ భాగస్వాములతో చర్చలు జరుపుతున్నామన్నారు. భారత్ ద్వైపాక్షికంగా, క్వాడ్, ఇతర బహుపాక్షిక వేదికల్లో అమెరికాకు ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా వ్యవహరించిందని పునరుద్ఘాటించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని తాము సన్నిహితంగానే ఉంటామని చెప్పారు. చొరబాట్లు సైనిక, పౌరుల ద్వారా ప్రాదేశిక క్లెయిమ్‌లను ఏకపక్షంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రస్తుత భారత్ చర్యలను తాము పూర్తిగా సమర్థిస్తామని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ ప్రకటించారు.

ఇక చట్టబద్ధం

## స్వలింగ వివాహ బిల్లుపై అమెరికా అధ్యక్షుడి సంతకం

స్వలింగ వివాహ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతకం చేయడంతో ఆ బిల్లు చట్టమైంది. బిల్లుపై సంతకం చేశాక వైట్‌హౌస్ వద్ద బైడెన్ మాట్లాడారు. అమెరికా సమానత్వం వైపు కీలక అడుగులు వేసిందని వ్యాఖ్యానించారు. ఇదొక చరిత్రాత్మక తరుణమని ఆయన పేర్కొన్నారు.



చట్టపరంగా..

### టిక్‌టాక్ నిషేధానికి బిల్లు

జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని 100 మిలియన్లకు పైగా వినియోగిస్తున్న టిక్‌టాక్‌పై నిషేధం విధించాలని అమెరికా చట్టసభ్యులు అమెరికా కాంగ్రెస్‌లో ప్రతిపాదించారు. ఈ యాప్ ద్వారా చైనా ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించేలా వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశాలున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రాజకీయ ప్రేరేపితమని టిక్‌టాక్ యాజమాన్యం, చైనీస్ టెక్ దిగ్గజం బైట్‌డాన్స్ అభివర్ణించింది.

### తప్పిన అభిశంసన వేటు

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా అభిశంసన వేటు నుంచి తప్పించుకున్నారు. కానీ, పాలక పక్షమైన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ)కు సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ ఆదేశాలను నలుగురు సభ్యులు వ్యతిరేకించి, అధ్యక్షుడి అభిశంసనకు అనుకూలంగా ఓటు వేశారు. వారిలో బహిష్కృత అధ్యక్షుడు జాకబ్‌జుమా మాజీ భార్య న్కోసజానా డ్లామిని జుమా ఉన్నారు. ఆమె ఏఎన్‌సీ అధ్యక్ష పదవికి రమాఫోసాపై పోటీ పడుతున్నారు.



భారత్-చైనా సరిహద్దులో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాలు కృషి చేయాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ పిలుపునిచ్చారు. ఈనెల 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్ట్సే ప్రాంతంలో వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వెంబడి చైనా సైనికుల దూకుడుకు భారత సైన్యం కళ్లెం వేసింది.

ఉక్కుపాదం

## ఇరాన్‌లో హిజాబ్ ఉద్యమకారులకు జైలుశిక్ష

ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమంలో పాల్గొన్నవారికి వివిధ రకాల శిక్షలను ప్రభుత్వం విధిస్తోంది. ఇరాన్ రాజధాని, చుట్టుపక్కల కోర్టులు ఇటీవల నిరసనల్లో పాల్గొన్నారన్న ఆరోపణలపై 400 మందికి పదేళ్ల వరకు జైలు శిక్ష విధించాయి. 160 మందికి ఐదేళ్ల నుంచి పదేళ్ల మధ్య, 80 మందికి రెండు నుంచి ఐదేళ్ల వరకు, 160 మందికి రెండేళ్ల జైలు శిక్షను విధించాయని న్యాయవ్యవస్థ చీఫ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"మట్టిలో హ్యూమస్ తయారయ్యేందుకు చాలాకాలం పడుతుంది. దాన్ని పది నిమిషాల్లో నాశనం చేయొద్దని నా మనవి. హ్యూమస్ అనేది లాటిన్ పదం. భూమి అని అర్థం"

- పూరీ జగన్నాథ్, దర్శకుడు





8

వైజాగ్‌లో జనవరి 8న వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.



## బాలకృష్ణకు కూతురిగా నటించనున్న శ్రీలీల

బాలకృష్ణ హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న వీరసింహారెడ్డి సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. బాలయ్య ఈ చిత్రం తర్వాత అనిల్ రావిపూడితో సినిమా చేయనున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. తండ్రీ, కూతురు సెంటిమెంట్‌తో సాగే ఈ సినిమాలో బాలయ్య కూతురుగా శ్రీలీల నటించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే చిత్రబృందం శ్రీలీలను సంప్రదించగా, ఆమె కూడా వెంటనే ఓకే చెప్పారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. షైన్ స్క్రీన్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక జవాల్కర్‌ను మేకర్స్ ఎంపిక చేశారట. ప్రియాంక ఇప్పటికే ఫోటో షూట్ కూడా నిర్వహించినట్లు సమాచారం.



## ఈ ఏడాది మోస్ట్ పాపులర్ భారతీయ చిత్రాల్లో 'ఆర్ఆర్ఆర్'

ఈ ఏడాది ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చినా, కొన్నింటికే వారు బ్రహ్మరథం పట్టారు. ప్రేక్షకులు భాషతో సంబంధం లేకుండా కంటెంట్‌కే ఓటు వేశారు. 'ఆర్ఆర్ఆర్' వంటి భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు, లోబడ్జెట్ సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. అలా, ఈ ఏడాది ప్రేక్షకుల మనసు గెలిచిన సినిమాల జాబితాను ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ విడుదల చేసింది. 'టాప్ 10 మోస్ట్ పాపులర్ ఇండియన్ మూవీస్ ఆఫ్ 2022' పేరుతో విడుదల చేసిన జాబితాలో 'ఆర్ఆర్ఆర్' అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. 'విక్రమ్', 'కాంతార', '777 చార్లీ' వంటి సినిమాలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 22న జరగనుంది.



## పుజారా సెంచరీ మిస్, శ్రేయస్ హాఫ్ సెంచరీ

బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా టాపార్డర్ విఫలమైంది. 48 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయిన దశలో పుజారా, శ్రేయస్ టీమిండియాను ఆదుకున్నారు. తొలిరోజు వీళ్లిద్దరి సెంచరీ భాగస్వామ్యంతో ఆటముగిసే సమయానికి టీమిండియా 6 వికెట్లకు 278 రన్స్ చేసింది. తొలిరోజు చివరి బంతికి అక్షర్ పటేల్ (13)ను ఔట్ చేసి బంగ్లాదేశ్ పైచేయి సాధించింది. పుజారా 90 రన్స్ చేసి అవుటవగా, శ్రేయస్ అయ్యర్ 82 రన్స్‌తో అజేయంగా నిలిచాడు.

### ఫిఫా వరల్డ్ కప్‌లో నేటి మ్యాచ్‌లు

ఫ్రాన్స్ x మొరాకో (సెమీస్)
(రా.12.30 నుంచి)

# సెమీస్‌లో మెస్సీ మ్యాజిక్ షో, వరల్డ్ కప్ ఫైనల్‌కి అర్జెంటీనా



అర్జెంటీనా ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్రొయేషియాతో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో అర్జెంటీనా 3-0 గోల్స్ తేడాతో విక్టరీ సాధించింది. లుసైల్ స్టేడియంలో నిన్న అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. ఆట ఆరంభం నుంచి మెస్సీ తన అటాకింగ్ స్కిల్స్‌తో క్రొయేషియాను ముప్పుతిప్పలు పెట్టాడు. ఒక గోల్ చేయడంతోపాటు, మరో గోల్ చేయడానికి సహకరించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకొన్నాడు. 2022 ప్రపంచకప్‌లో అర్జెంటీనా ఆడిన 6 మ్యాచ్‌ల్లో నాలుగుసార్లు ఈ అవార్డును దక్కించుకొన్నాడంటే అతడి ఫామ్‌ను అర్థం చేసుకోవచ్చు. అర్జెంటీనా వరల్డ్‌కప్ ఫైనల్లోకి ప్రవేశించడం ఇది ఆరోసారి. అర్జెంటీనా మరో ప్లేయర్ అల్వరేజ్ కూడా సూపర్ గేమ్‌తో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ 34వ నిమిషంలో క్రొయేషియా గోల్ కీపర్ డామినిక్ లివాకోవిక్ ఫౌల్ చేయగా పెనాల్టీ ఇచ్చారు. ఆ అవకాశాన్ని మెస్సి వినియోగించుకున్నాడు. 39వ నిమిషంలో మెస్సి ఇచ్చిన పాస్‌ను అద్భుత రీతిలో గోల్‌గా మలిచాడు అల్వరేజ్. ఇక సెకండ్ హాఫ్‌లో బ్రేక్ తర్వాత మెస్సీ మళ్లీ మాయ చేశాడు. గోల్ పోస్టును అటాక్ చేశాడు. క్రొయేషియా డిఫెండర్లను దాటుకుంటూ మెస్సి గోల్ పోస్టు దిశగా దూసుకువెళ్లాడు. మెస్సి ఇచ్చిన పాస్‌తో అల్వరేజ్ 69వ నిమిషంలో మరో గోల్ చేశాడు. దీంతో క్రొయేషియాపై అర్జెంటీనా 3-0 గోల్స్ తేడాతో నెగ్గి ఫైనల్లోకి ఎంట్రీ ఇచ్చింది.

చైతన్యరథం



జగనన్న ఊళ్లు నిర్మిస్తానంటూ మీడియాలో, ప్రజల్లో ఊదరగొడుతున్న ముఖ్యమంత్రి, ఎప్పటికి నిర్మిస్తాడో చెప్పాలి?. పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న ఆలోచన, తాపత్రయం జగన్‌కు లేవు.

- కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రి

40 వసంతాల తెలుగుదేశం

# జగన్ ఇప్పటికైనా చెంపలేసుకోవాలి : కాల్వ

జగన్ ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని, పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని చెంపలేసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంపై ఆశలు పెట్టుకొని జగన్ వంచనకు గురైన పేదలు తిరగుబాటు చేసేరోజు దగ్గర్‌లోనే ఉన్నాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించుకుంటే, ఆ బిల్లులు కూడా నిలిపివేసి వైసీపీ ప్రభుత్వం పేదలపై కక్ష సాధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం ఇళ్లనిర్మాణానికి రూ.11,414కోట్లు ఖర్చుపెడితే, మూడున్నరేళ్లలో జగన్ రెడ్డి రూ.3,960కోట్లు వెచ్చించారని అన్నారు. ఆ సొమ్ముకూడా వైసీపీ నేతల జేబుల్లోకే వెళ్లిందని ఆరోపించారు. అంతిమంగా వైసీపీ ప్రభుత్వం పేదలను ముంచేసిందని దుయ్యబట్టారు.





## ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం : కాల్వ

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు, జగనన్న ఊళ్లు నిర్మిస్తామని చెప్పిన జగన్, చివరకు కన్నీళ్లే మిగిల్చాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. జూమ్ ద్వారా బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఇళ్ల నిర్మాణంలో జగన్ అసమర్థతను, ఆయన ప్రభుత్వ చేతగానితనాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన సమాచారంతో ఎండగట్టారు. మూడున్నరేళ్లలో 18లక్షల ఇళ్లు కట్టాల్సిన ముఖ్యమంత్రి, 5 ఇళ్లు నిర్మిస్తే, జగనన్న ఊళ్లు ఎప్పుడు కడతారని విమర్శించారు. బీహార్ వంటి వెనుకబడిన రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మూడేళ్లలో 16 నుంచి 17లక్షల ఇళ్లు నిర్మించగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం కేవలం 5 ఇళు మాత్రమే కట్టిందంటే గృహ నిర్మాణం ఎంతటి దయనీయస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థికసాయాన్ని కూడా గత ప్రభుత్వంలో ఇచ్చిన దానికంటే జగన్ ప్రభుత్వం దారుణంగా తగ్గించిందని చెప్పారు. ముఖ్యమంత్రి అసమర్థత, చేతగానితనం, నిర్లక్ష్యం కలిసి పేదలకుశాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. "త్వరలోనే టీడీపీ బృందాలు రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల నిర్మాణాన్ని పరిశీలించి, పేదల వేదనను, ప్రభుత్వం నిర్మిస్తామని చెబుతున్న ఇళ్ల నిర్మాణంలోని డొల్లతనాన్ని బయటపెడతాయి" అని కాలవ స్పష్టం చేశారు.

## సంక్షిప్తం

### అడియాసలే

ఇళ్ల నిర్మాణం పేరుతో పేదల ఆశలను అడియాశలు చేసిన జగన్, నిర్మాణం ముసుగులో వందల కోట్ల కుంభకోణానికి తెరలేపాడని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు.

### నిరూపణకు సిద్ధం

ఇళ్లన్నీ పునాదుల్లోనే ఆగిపోయాయని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ముసుగులో వైసీపీ నేతలు చేసిన అవినీతిని నిరూపించ డానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

### కలగానే సొంతిల్లు

పేదల సొంతింటి కలను ఛిద్రం చేసిన జగన్, నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నాడని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నయవంచకుల పాలనలో పేదలు అడుగడుగునా వంచనకు గురవుతున్నాని అన్నారు.

## విజ్ఞప్తి

టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా పొట్టి శ్రీరాములు వర్థంతి కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పాటు నుంచి, ప్రత్యేక గుర్తింపు ప్రాణత్యాగం చేసిన మహనీయుని ఆశయాన్ని జగన్ తుంగలో తొక్కుతూ, రాష్ట్రాభివృద్ధిని ప్రశ్నార్థకం చేశారని అన్నారు.



LISTEN

పంచాయతీల ఖాతాల్లో నిధులు లేకపోతే ఎలా అభివృద్ధి చేయాలి అంటూ ఉయ్యూరు మండల సర్పంచులు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు.

పిలుపు

## అధికార పార్టీ వైఫల్యాలను తెలియజేయండి



అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలందరికీ తెలిసేలా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం చిలకలూరిపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌ను గద్దె దింపితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

అంతేనా!

## 8 ఏళ్లయినా ఆస్తుల విభజన తేల్చని తెలంగాణ

తెలుగురాష్ట్రాల మధ్య ఆస్తుల విభజనపై ఏపీ సర్కార్ పిటిషన్ వేసింది. రూ.1,42,601 కోట్ల విలువైన ఆస్తులను విభజించకుండా తెలంగాణ కాలయాపన చేస్తోందని ఆరోపించింది. విభజన సందర్భంగా 91 శాతం ఆస్తులు హైదరాబాద్‌లోనే ఉన్నాయని, విభజన జరిగి 8 ఏళ్లయినా ఆస్తుల విభజనకు తెలంగాణ సహకరించడం లేదని తెలిపింది.